

మంత్రి వివేక్‌కు సత్కారం

తెలంగాణ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ నూతన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పి.బల్వంత్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. -నల్లకుంట, ఆంధ్రజ్యోతి



కార్మిక, గనులశాఖ నూతన మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామిని వడ్డెర సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ నేతలు, తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్ అధ్యక్షతన సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వడ్డెర సంఘం తెలంగాణ లక్ష్యసాధన కమిటీ అధ్యక్షుడు, ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణరాజు, వడ్డెరసంఘం తెలంగాణ(గన్ను దెబ్బ) రాష్ట్ర అధ్యక్షుడు, ట్రస్ట్ వైస్‌చైర్మన్ ఎత్తరి అంతయ్య, వడ్డెరసంఘం ముఖ్య సలహాదారులు డా. ఓర్సు కృష్ణయ్య, వెంటేష్, పల్లపు లక్ష్మీనారాయణ, దండుగుల రాములు, పల్లపు గణేష్, సత్యనారాయణ, తన్నీరు వెంకటకృష్ణ, గండికోట కుమార్, నరసింహ, నరేష్, నాగేష్, సాయి, శివ, శ్రీనివాస్, లక్ష్మి, సతీష్, రమేష్, సాయికృష్ణ, సంజీవరావు, కృపతదితర నాయకులు పాల్గొని అభినందనలు తెలిపారు.

చిక్కడపల్లి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి):

తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

కవాడిగూడ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని శుక్రవారం ముషీరాబాద్ సర్కిల్ 15 టౌన్ ఏసీపీ దేవేందర్ సిబ్బందితో కలిసి స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకుల ప్రవీణ్ పర్యవేక్షించారు. కవాడిగూడ చౌరస్తాలో విగ్రహం ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కొద్ది రోజుల క్రితం కలెక్టర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, పోలీసు ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు టౌన్‌ప్లానింగ్ అధికారులు అనువైన స్థలాన్ని సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలనర్సింహ, విజయ్‌కుమార్, రాజు యాదవ్, కృష్ణ, సతీష్, వి కిషన్, బాబూరావు, శేషు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

కవాడిగూడ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గాంధీనగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ హరీష్ తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 50 నుంచి 55 ఏళ్ల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి న్యూ బోయిగూడలోని ఫ్లోరా హోటల్ సమీపంలోని ఫుట్‌పాత్‌పై చనిపోయి ఉండటాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ ప్రాంతానికి చేరుకున్న వారు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడు యాచకుడై ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి వివరాలు తెలిస్తే 87126 60143 నంబర్‌లో సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజా సంక్షేమానికి కృషి

- టీపీసీసీ ప్రధానకార్యదర్శి వెంకటగోవిందరావు

చిక్కడపల్లి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమానికి కృషి చేస్తానని టీపీసీసీ ప్రధానకార్యదర్శిగా నియమితులైన గాంధీనగర్ డివిజన్‌కు చెందిన వెంకటగోవిందరావు అన్నారు. శుక్రవారం సీనియర్ నేత ఎండీ మహమూద్ తదితరులు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. తన సేవలను గుర్తించి పార్టీ మంచి గుర్తింపు ఇచ్చిందని వెంకటగోవిందరావు ఈ సందర్భంగా అన్నారు. పార్టీ పటిష్ట కోసం మరింతగా కృషి చేస్తానన్నారు.



గోవిందరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మహమూద్



టీపీసీసీ ప్రచార సెల్ కో-కన్వీనర్‌గా నియమితులైన పర్యాటక శాఖ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాను ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ, తెలంగాణ శాఖ ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలా శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కటకం శ్రీనివాస్‌గుప్తా, నార్ల నారాయణ, నాయకులు ప్రభాకర్, గుండ శ్రీనివాస్, నర్సింగ్‌రావు, నవీన్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువా కప్పి సన్మానించారు.

- రాంనగర్, ఆంధ్రజ్యోతి.



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన జి.నాగభూషణం శుక్రవారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను సత్కరించారు. కాంగ్రెస్ నాయకులు తొలుపునూరి కృష్ణగౌడ్, ఆర్.లక్ష్మణ్‌యాదవ్, లక్‌పతి యాదగిరిగౌడ్, శ్రీకాంత్, నిరంజన్ తదితరులు ఉన్నారు. - రాంనగర్, ఆంధ్రజ్యోతి



టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా డాక్టర్ ఆడం రాజ్ డెక్కపాటి... టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. క్రిస్టియన్ వర్గానికి తగు ప్రాతినిధ్యం కల్పించిన నేపథ్యంలో కృతజ్ఞతలు తెలిపారు.

నల్లకుంట, ఆంధ్రజ్యోతి

పడకేసిన పారిశుధ్యం





తిలక్‌నగర్ స్ట్రీట్ నంబర్ 11లో నిలిచిన వరద నీరు, పేరుకుపోయిన చెత్త



నడిచేందుకు ఇబ్బందికి గురవుతున్న మహిళ



తిలక్‌నగర్ మెయిన్ రోడ్ పక్క వీధిలో చెత్త

నల్లకుంట, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కురుస్తున్న వర్షాలకు నల్లకుంట డివిజన్‌లో వరద నిల్వ ఉండటంతోపాటు చెత్తాచెదారం పేరుకుపోయింది. ఇది కాస్త దుర్వాసన వెదజల్లుతోంది. స్థానిక ప్రజలు తిరిగేందుకు ఇబ్బందికి గురవుతున్నారు. డివిజన్ తిలక్‌నగర్ మెయిన్ రోడ్ అపోలో ఫార్మసీ షాపు ఎదురుగా స్ట్రీట్ నంబర్ 11 వీధిలో చెత్తాచెదారం పేరుకుపోవడం అందుకు నిదర్శనం. ఈ వీధి ముందు భాగంలో పలు ఏరియాల్లో సేకరించిన చెత్తను తీసుకొచ్చి ప్రాంతంలోనే పడేస్తుండటం ఒకకారణం. ఈ విషయంపై జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక కార్పొరేటర్ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

అంతర్జాతీయ యోగా డే కార్యక్రమానికి రావాలని శుక్రవారం ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను బ్రహ్మకుమారి కేంద్రం హెడ్ జయశ్రీ ఆహ్వానించారు. చిక్కడపల్లి బ్రహ్మకుమారి కేంద్రంలో ఈనెల 15న కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆహ్వాన పత్రికను అందజేశారు. ప్రసాద్, శ్రీదేవి, వైశాలి పాల్గొన్నారు. చిక్కడపల్లి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి):



పెంచిన బస్‌పాస్ చార్జీలను ఉపసంహరించుకోవాలి

రాంనగర్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ యాజమాన్యం పెంచిన 20 శాతం బస్‌పాస్ చార్జీలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు విజయ్ మల్లంగి ఆరోపించారు. ఈ చార్జీల వల్ల పేద ప్రజలపై భారం పడుతోందని పేర్కొన్నారు. శుక్రవారం ఆర్టీసీ బస్‌భవన్ వద్ద ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు రాకేష్‌సింగ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. బస్‌పాస్ చార్జీలను పెంచి పేద విద్యార్థులు, ప్రయాణికులపై భారం మోపారన్నారు. వెంటనే పెంచిన చార్జీలను తగ్గించాలని, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సుధారాణి, డాక్టర్ లక్ష్మనాయుడు, బాబులాల్, రాకేష్‌రెడ్డి, జావీద్, షాబాజ్, తివారీ, రేహ్మాన్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



రాంనగర్: బస్‌భవన్ ఎదుట ధర్నా చేస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు విజయ్ మల్లంగి, రాకేష్‌సింగ్ తదితరులు

కవాడిగూడలోనూ

కవాడిగూడ : బస్‌పాస్ చార్జీల పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆమ్‌ఆద్మీపార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. బస్‌పాస్ చార్జీలు పెంచడం వల్ల సామాన్య మధ్య తరగతి విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఇది పేద మధ్య తరగతి ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు. పెంచిన చార్జీలకు నిరసనగా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.

శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

బర్కత్‌పుర, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : వర్షా కాలం సందర్భంగా అంబర్‌పేట సర్కిల్ 16 పరిధిలో చేపట్టిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని డీఎంసీ మారుతిదివాకర్ తెలిపారు. శుక్రవారం కాచిగూడ డివిజన్‌లోని మౌలానాఆజాద్‌నగర్, బండలబస్తీ, ఇందిరానగర్, చప్పల్‌బజార్, రహ్మత్‌బాగ్, బద్రుకా కళాశాల వీధి తదితర ప్రాంతాలలో కార్పొరేటర్ కన్నె ఉమాదేవితో కలిసి శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

'సాగు సెమినార్'ను జయప్రదం చేయాలి

చిక్కడపల్లి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రైతుసంఘం, అరిబండి లక్ష్మీనారాయణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 19న సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే అరిబండి లక్ష్మీనారాయణ మెమోరియల్ లెక్చర్ వానాకాలం సాగు సెమినార్‌ను జయప్రదం చేయాలని ఆయా సంఘాల ప్రతినిధులు టి. సాగర్, ప్రొ. అరిబండి ప్రసాదరావు పిలుపునిచ్చారు. ఆర్టీసీక్రాస్‌రోడ్‌లోని రైతుసంఘం రాష్ట్ర కార్యాలయంలో వారు శుక్రవారం సెమినార్ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు.

సామూహిక అక్షరాభ్యాసం

చిక్కడ పల్లి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరిన పిల్లలకు శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ ఎ. పావనివినయ్‌కుమార్ సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ వినయ్‌కుమార్‌తో కలిసి ఆమె పిల్లలకు అందజేసిన నూతన పలక, బలపంతో పిల్లలచేత అక్షరాలను దిద్దించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించిన ఎంతోమంది ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనతో భవిష్యత్‌లో ఉన్నతశిఖరాలకు చేరుకుంటారన్నారు.



పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తున్న కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్



భారతిని సన్మానిస్తున్న మనోహర్‌రెడ్డి, రాజమౌళి

శిక్షణ శిబిరాలు భవిష్యత్‌కు ఎంతో దోహదం

చిక్కడపల్లి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): శిక్షణ శిబిరాలు విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో దోహదపడుతాయని కేంద్ర సంగీతనాటక అకాడమీ సభ్యులు, ప్రముఖ నాట్యగురువు డా. ఎస్‌పీ భారతి అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం చిక్కడపల్లిలో ఆమెను సన్మానించి డ్యాన్సర్స్ డ్యాన్సర్ అవార్డుతో సత్కరించారు. కూచిపూడి నాట్య అంశంపై వేసవి శిక్షణా శిబిరాలను ఏటా నిర్వహిస్తుంటానని భారతి తెలిపారు. ఇందులో శిక్షణ పొందిన కళాకారిణులు గొప్పగా రాణిస్తున్నారన్నారు. కార్యక్రమంలో లయన్స్ గవర్నర్ ఎన్ మనోహరరెడ్డి, బత్తిన రాజమౌళి, డా. మహేశ్వర స్వామి సిద్ధాంతి, సంతోషి, లతా మాధురి, మనోజ్, డా. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రేమ్‌నగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు

డ్రైనేజీ పైప్‌లైన్ పనుల ప్రారంభం

అంబర్‌పేట, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : అంబర్‌పేట డివిజన్ ప్రేమ్‌నగర్‌లో రూ. 4 లక్షలతో చేపట్టిన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, నాయకులు లవంగం ఆంజనేయులు, రామారావుయాదవ్, నరేందర్ ముదిరాజ్, సురేష్, జలమండలి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కత్తితో దాడి చేసిన యువకుడి అరెస్ట్

బర్కత్‌పుర, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : మద్యం మత్తులో కత్తితో దాడి చేసిన యువకుడిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ టి.జ్యోత్స్న, అడ్మిని ఎస్ఐ పి.రవికుమార్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆశిష్ సహాన్ (25) కాచిగూడ చప్పల్‌బజార్‌లో నివాసముంటూ పెయింటర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి ఆశిష్ సహాన్ పూటుగా మద్యం తాగి ఆ మత్తులో నానా హంగామా చేశాడు. చప్పల్‌బజార్‌కు చెందిన సంజయ్ సహానీపై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో అతడికి మెడపై గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఆస్పత్రిలో చేర్పించారు. సంజయ్ ఫిర్యాదు మేరకు నిందితుడిపై శుక్రవారం కేసు నమోదైంది. ఆ మేరకు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ఆస్తి పన్ను చెల్లించని ఐదు షాపుల సీజ్

బర్కత్‌పుర, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : అంబర్‌పేట సర్కిల్ 16 పరిధిలో ఆస్తి పన్ను చెల్లించని ఐదు షాపులు సీజ్ చేసినట్లు శుక్రవారం జీహెచ్ఎంసీ డీఎంసీ మారుతిదివాకర్ తెలిపారు. షాపులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశామని, అయినప్పటికీ కొన్ని షాపుల యజమానులు ఇచ్చిన చెక్కులు బౌన్స్ కావడంతో ఈ చర్యలు తీసుకున్నామన్నారు. హైదర్‌గూడలోని పావని ఫెర్టిలైజర్ షాపు యజమాని 9.54 లక్షల రూపాయలు, కాచిగూడ క్రౌన్ లాడ్జి నిర్వాహకులు 13 లక్షల రూపాయలు, కాచిగూడ షూటర్స్ వస్త్ర షాపు వారు 6.50 లక్షలు రూపాయలు, హిమాయత్‌నగర్‌లోని డబ్ల్యూడబ్ల్యూ రెడీమెడ్ షాపు 6 లక్షల రూపాయలు, లింగంపల్లి చౌరస్తా వద్ద న్యూయార్క్ రెడీమెడ్ షాపు 6 లక్షల రూపాయల పన్ను చెల్లించాల్సి ఉందన్నారు. సోమవారం వరకు వీటిని చెల్లించకపోతే క్రిమినల్ కేసు నమోదు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశించినట్లు ఆయన తెలిపారు.



కాచిగూడలో వస్త్ర షాపును సీజ్ చేస్తున్న డీఎంసీ మారుతిదివాకర్ తదితరులు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ఆజామాబాద్ డివిజన్, హైదరాబాద్ సిటీ-1 పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా ఉండదని సీబీడీ ఏడీఈలు నాగేశ్వరరావు, వినోద్‌కుమార్ తెలిపారు. టూరిస్ట్ హోటల్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి 11 గంటల వరకు, భోలక్‌పూర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, రెడ్‌రోజ్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ప్రివెంటివ్ మెడిసిన్ పరిధిలో ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు కరెంట్ సరఫరాలో అంతరాయం కలుగుతోందని పేర్కొన్నారు. రేణుకా ఎన్‌క్లేవ్ పరిధిలో మధ్యాహ్నం 2నుంచి 3 గంటల వరకు, విద్యానగర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 3.30 గంటల వరకు, బాలాజీనగర్ పరిధిలో సాయంత్రం 4 నుంచి 4.30 గంటల వరకు, బర్కత్‌పుర పరిధిలో సాయంత్రం 4.30 నుంచి 5 వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



నూతనంగా ఎన్నికైన భోలక్‌పూర్ డివిజన్ కమిటీ సభ్యులు

బీజేపీ భోలక్‌పూర్ డివిజన్ కమిటీ నియామకం

ముషీరాబాద్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా రాజశేఖర్, శివకుమార్, విశ్వేశ్వర్‌తోపాటు డివిజన్ పూర్తిస్థాయి కమిటీని ప్రకటించారు. శుక్రవారం డివిజన్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వెల్లడించారు. బీజేపీ డివిజన్ ఉపాధ్యక్షుడిగా వీరేష్‌గుప్తా, ధర్మేందర్, రమేష్, జ్యోతి, కార్యదర్శులుగా ప్రభాకర్, నరేష్, పృథ్వీ రాఘవేంద్ర, కోశాధికారి జ్యోతిరాణిలను నియమించారు. కమిటీ సభ్యులను సైతం ప్రకటించారు. కార్యక్రమంలో బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రమేష్‌రామ్, జాయింట్ కన్వీనర్ మహేష్‌కుమార్, జాతీయ ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు పూస రాజు, రాష్ట్ర నాయకులు ఆర్.విశ్వం, బిజ్జి కనకేష్‌కుమార్, నగర నాయకులు నందగిరి నరసింహ, కృష్ణ, చంద్రమోహన్, శేషసాయి తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన చిన్నారి.. చైల్డ్ హోమ్ చెంతకు

బర్కత్‌పుర, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): తప్పిపోయి ఏడ్చుత్తూ రోడ్డుపై తిరుగుతోన్న మూడేళ్ల చిన్నారిని కాచిగూడ పోలీసులు చైల్డ్‌హోంకు తరలించారు. ఇన్‌స్పెక్టర్ తాళ్లోజు జోత్స్న తెలిపిన వివరాల ప్రకారం.. తల్లిదండ్రుల నుంచి తప్పిపోయిన సూర్య (3) శుక్రవారం కాచిగూడ రాజేంద్రనగర్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాల వద్ద రోడ్డుపై ఏడ్చుత్తూ తిరుగుతుండటం చూసిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. పాఠశాల వద్దకు వచ్చిన వారు చిన్నారిని స్టేషన్‌కు తీసుకెళ్లారు. అనంతరం చైల్డ్ హోమ్‌లో అప్పగించినట్టు జోత్స్న తెలిపారు. బాలుడికి సంబంధించిన వారు 87126 60540, 87126 61261 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



సూర్య

బీజేపీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

నల్లకుంట, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : ప్రధానమంత్రి నరేంద్రమోదీ 11 ఏళ్ల పాలనను పురస్కరించుకుని బీజేపీ నేతలు మొక్కలను నాటి నీరుపోశారు. ముఖ్యఅతిథులుగా బీజేపీ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.గౌతమ్ రావు, నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ యాకర.అమృత, మాజీ కార్పొరేటర్ వనం రమేష్‌లు హాజరయ్యారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కె.లక్ష్మణ్‌కుమార్, మల్లికార్జున్, ఎస్.రాంజగదీష్ ముదిరాజ్, ఎం.మధుసూదన్‌యాదవ్, కె.బి.బాబు, ఎం.శ్యామ్‌రాజ్ ముదిరాజ్, కె.బి.రాజు, ఎం.మురళీయాదవ్, ఎం.శివకుమార్, ఎం.బి.కిషోర్‌కుమార్, ప్రశాంత్ జోషి, పెంటం ధర్మేందర్ పాల్గొన్నారు.



ఆకట్టుకున్న 'ఆపాత మధురాలు'

ఆపాత మధురాలు 323వ సినీసంగీత విభావరి శ్రోతలను ఆకట్టుకుంది. రాగమాధురి మ్యూజిక్ అకాడమీ సంస్థ వారు రసనాథ క్రియేషన్స్, సరిగమ మ్యూజిక్ అకాడమీ సౌజన్యంతో శుక్రవారం రాత్రి త్యాగరాయగానసభలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో ప్రముఖ గాయకులు వినోద్‌బాబుకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. అనంతరం రాగమాధురి అధ్యక్షుడు పుల్లారావు మాట్లాడుతూ రాగమాధురి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయన్నారు.

చిక్కడపల్లి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి)

విద్యార్థులను తీర్చిదిద్దాల్సింది ఉపాధ్యాయులే

- ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రీ

రాంనగర్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రీ అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ కళాశాల ఆవరణలో విద్యా సంస్థలకు చెందిన అధ్యాపకులకు ఈనెల 9 నుంచి 13 వరకు జరిగిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్‌పై శిక్షణ శుక్రవారంతో ముగిసింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పుల గురించి తెలిపారు. శిక్షణ పొందిన అధ్యాపకులకు సర్టిఫికెట్‌లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉస్మానియా వర్సిటీ ఐక్యూఏసీ పూర్వ మాజీ డైరెక్టర్ లక్ష్మీపతిరావు, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ నిర్మతి, కళాశాల ప్రిన్సిపాల్ మట్ట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



అధ్యాపకురాలికి సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న లింబాద్రీ